క్లుప్తంగా

బారువలో పల్లెనిద్ర



జెడ్పీ చైర్‌పర్సన్ విజయ పల్లెనిద్ర

సోంపేట: జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ మంగళ వారం రాత్రి బారువలో పల్లె నిద్ర నిర్వహించారు. స్థానిక మహిళలతో రచ్చ బండ కార్యక్రమం నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ రత్నం బాలరాజు

వజ్రపుకొత్తూరు: అమలపాడు పంచాయతీ చింతవానిపేటలో సీసీ రహదారి నిర్మాణానికి మంగళవారం సర్పంచ్ దున్న రత్నం బాలరాజు శంకుస్థాపన చేశారు. 450 మీటర్లు మేర గ్రావెల్ రహదారిపై రూ.10 లక్షల జీజీఎంపీ (గడప గడపకూ మన ప్రభుత్వం) నిధులతో సీసీ రహదారి నిర్మిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. అభివృద్ధి పనులకు సీఎం జగన్ ప్రతీ పంచాయతీకి రూ.20లక్షల నిధులు కేటాయించారని చెప్పారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కారాడ గిరిబాబు, డి.ఢిల్లీరావు, వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు లింగరాజు, టి.నాగేశ్వరరావు, వై.పాపారావు తదితరులు పాల్గొన్నారు.

బావి బాగుపడింది



బావిని పరిశీలిస్తున్న ఎంపీడీఓ

మందస: మూలిపాడులో గల ఓ బావి శిథిలావస్థకు చేరుకోవడంతో వైఎస్సార్ సీపీ నేత, సర్పంచ్ గుసిరి వెంకటరావు ప్రత్యేక కృషితో బావిని బాగు చేయించారు. ఎంపీడీఓ వాయలపల్లి తిరుమలరావు మంగళవారం బావిని పరిశీలించి సర్పంచ్‌ను అభినందించారు.

చెరువులో ఆక్రమణల గుర్తింపు



సిబ్బందితో మాట్లాడుతున్న ఆర్డీఓ

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధిలోని బెల్లుపడ గ్రామంలో సర్వే నంబర్ 212లో కోటేరుబంద చెరువులో 10 ఎకరాల 50 సెంట్లు ఆక్రమణలు జరిగినట్లు గుర్తించామని ఆర్డీఓ తమరాల సీతారామమూర్తి తెలిపారు. ఇటీవల నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందనలో వచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం పరిశీలించారు. నివేదిక సిద్ధం చేసి కలెక్టర్‌కు అందజేస్తామన్నారు.

కరాటే పోటీల్లో వెంకటేశ్ ప్రతిభ



కాంస్య పతకం అందుకుంటున్న వెంకటేశ్

పలాస : బొడ్డపాడు గ్రామానికి చెందిన మద్దిల వెంకటేశ్ కరాటే పోటీల్లో సత్తాచాటాడు. పశ్చిమబెంగాల్‌లో జరిగిన ఈస్టిండియా కరాటే చాంపియన్‌షిప్‌లో పాల్గొని కాంస్య పతకం సాధించాడు. ఈ సందర్భంగా యువకుడిని యాదవ కులపెద్దలు కిక్కర ఢిల్లీరావు, రాపాక చిన్నారావు మంగళవారం అభినందించారు.

వైద్యుడి మృతికి సంతాపం



ఎస్.వి.నాయుడు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ప్రిన్సిపాల్ గోవిందమ్మ

టెక్కలి: పట్టణానికి చెందిన తొలితరం వైద్యుడు డాక్టర్ ఎస్.వి.నాయుడు మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. నిరుపేదల వైద్యునిగా, క్రికెట్ క్రీడా ప్రోత్సాహకునిగా, సామాజిక వేత్తగా పేరుగాంచిన డాక్టర్ ఎస్.వి.నాయుడు మృతి పట్ల టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం సంతాప సభ ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

నేలతల్లికి నమస్కారం

ఇచ్ఛాపురం రూరల్/కంచిలి/కవిటి: జాతీయత, సమైక్యతా భావాన్ని పది మందిలో స్ఫూర్తి కలిగించడానికి 'నేలతల్లికి నమస్కారం ..వీరులకు వందనం' కార్యక్రమాలను మంగళవారం ఇచ్ఛాపురం, కంచిలి, కవిటిలో నిర్వహించారు. ఇచ్ఛాపురంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, ఏఎంసీ చైర్మన్ ఎస్.బాబూరావు, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, ఎంపీడీఓ ఎం.ఈశ్వరరావు, ఏపీఎం సనపల ప్రసాదరావు, కంచిలిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, ఎంపీడీఓ చల్లా శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, ఇప్పిలి కృష్ణారావు, ఏపీఓ జి.ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

కోర్కెలు తీర్చే కల్పవల్లి.. కొత్తమ్మతల్లి



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



కొత్తమ్మతల్లిని దర్శించుకుంటున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి, కుటుంబ సభ్యులు



అమ్మవారిని దర్శించుకుంటున్న నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

కోటబొమ్మాళిలోని కొత్తమ్మ తల్లి ఉత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. అమ్మవారిని దర్శించుకునేందుకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. పలువురు ప్రముఖులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

– కోటబొమ్మాళి



బందోబస్తుకు వచ్చిన ప్రత్యేక బలగాలు



అమ్మవారి దర్శనానికి వచ్చిన కిల్లి కృపారాణి, రామ్మోహనరావు దంపతులు



ఉత్సవ కమిటీ సభ్యులు, ఈఓ రాధాకృష్ణ



వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న విద్యుత్‌నగర్‌కాలనీ వాసులు



ఆరోగ్య శిబిరాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ప్రసాదరావు



అమ్మవారి సన్నిధిలో కాళింగ కార్పొరేషన్ చైర్మన్ తిలక్, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు, ఎంపీపీ రోణంకి ఉమ తదితరులు



అమ్మవారి సేవలో టెక్కలి ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్‌నాయుడు

జగనన్న పాలనలో గ్రామ స్వరాజ్యం

సోంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో గ్రామస్వరాజ్యం వెల్లివిరుస్తోందని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. బారువ 1, 2 సచివాలయాల పరిధిలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం మంగళవారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి నాలుగన్నరేళ్లలో కలిగిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి బ్రోచర్లు అందజేశారు. పేదల కుటుంబాల్లో వెలుగులు నింపిన ముఖ్యమంత్రికి ప్రజలు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కంచిలి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, సర్పంచ్ యర్ర రజనీ, వైస్ ఎంపీపీ గురాల శ్రీను, ఉప సర్పంచ్ పెద్దింటి రాజేశ్వరరావు, ఎంపీటీసీలు మద్ది సునీత, తామాడ పద్మావతి, పార్టీ నాయకులు అమర లోకనాథం, మేరుగు తిరుపతిరెడ్డి, కర్రి సత్యం, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.



బుక్‌లెట్ అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

సోంపేట: ప్రజల మనసు గెలుచుకున్న నేత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అని, ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేసి పార్టీ విజయానికి కృషిచేయాలని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. సోంపేట పట్టణంలో ప్రైవేటు కల్యాణ మండపంలో మంగళవారం 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' అనే కార్యక్రమం నిర్వహణపై ఎమ్మెల్సీ నర్తు రామారావుతో కలిసి పార్టీ నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి తేడా ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వర్ రెడ్డి, సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్ రెడ్డి, జెడ్పీటీసీ తడక యశోద, మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ మండల కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, సర్పంచ్‌లు నగిరి ప్రభావతి, తడక జోగారావు,, ఏఎంసీ చైర్మన్ బతకల మోహనరావు, పీఏసీఎస్ చైర్మన్ రాతు విశ్వనాథం, వైస్ ఎంపీపీ గురాల శ్రీను, పార్టీ నాయకులు జి.తాతారావు, బి.రామారావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వీడియో ద్వారా అవగాహన కల్పిస్తున్న నర్తు రామారావు, పిరియా సాయిరాజ్

బ్యాంకు ఉద్యోగి ఔదార్యం

కాశీబుగ్గ: బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగి కొత్తపల్లి చిన్నాచారి ఉదారత చాటుకుంటున్నారు. ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లా పర్లాఖిమిడి సమీపంలోని దవిడిగాం గ్రామానికి చెందిన అనాథ వృద్ధురాలికి ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో నిత్యావసర సరుకులు, రూ.2వేల నగదు, వస్త్రాలు అందించారు.



సరుకులు అందిస్తున్న కొత్తపల్లి చిన్నాచారి

నేడు సామాజిక బస్సుయాత్ర సన్నాహక సమావేశం

కంచిలి: ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 26 నుంచి చేపట్టనున్న 'సామాజిక బస్సుయాత్ర' కార్యక్రమంలో భాగంగా ఇచ్ఛాపురం నుంచి ప్రారంభిస్తున్న బస్సుయాత్ర కార్యక్రమానికి సన్నాహక సమావేశాన్ని బుధవారం కంచిలిలో నిర్వహించనున్నట్లు నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం విడుదల చేశారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి కంచిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు ప్రాంగణంలో జరిగే ఈ సమావేశానికి వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కో–ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, రీజనల్ కో–ఆర్డినేటర్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, పశుసంవర్ధకశాఖ, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్‌లు పాల్గొంటారని పేర్కొన్నారు. సమావేశానికి నియోజకవర్గ పార్టీ శ్రేణులంతా హాజరుకావాలని కోరారు. కాగా, సభ ఏర్పాట్లను ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి మంగళవారం పర్యవేక్షించారు.

నీట్ పీజీలో ఠాగూర్‌కు 112వ ర్యాంకు

కాశీబుగ్గ: ఇటీవల విడుదలైన నీట్ సూపర్ స్పెషాలిటీ వైద్య విద్య పీజీ ప్రవేశపరీక్షల ఫలితాలలో పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ న్యూకాలనీకి చెందిన డాక్టర్ కిల్లి ఠాగూర్ 600 మార్కులకు గాను 428 మార్కులతో జాతీయ స్థాయిలో 112వ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా తండ్రి కొండలరావు, తల్లి ఉమా, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

వంటపాత్రల పంపిణీ

పలాస: మండలంలోని 83 ప్రభుత్వ పాఠశాలలకు వంటపాత్రలు, టాయిలెట్ సామగ్రిని మంగళవారం పంపిణీ చేశారు. బ్రాహ్మణతర్లా, బొడ్డపాడు, రెంటికోట తదితర కాంప్లెక్సు పరిధిలోని పాఠశాలలకు వీటిని అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసరావు, సత్యం , ఉర్నాన అప్పలరాజు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

'రైతు ద్రోహి గౌతు శివాజీ'



మాట్లాడుతున్న పీఏసీఎస్ అధ్యక్షుడు మధుకేశ్వరరావు

వజ్రపుకొత్తూరు రూరల్: వంశధార శివారు రైతులకు అప్పటి ఎమ్మెల్యే గౌతు శివాజీ ద్రోహం చేశారని పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశ్వరరావు అన్నారు. వజ్రపుకొత్తూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం వంశధార శివారు రైతులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. వంశధార శివారు భూములకు సాగునీరు అందటం లేదని టీడీపీ నాయకురాలు యార్లగడ్డ శిరీష స్పందనలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గత టీడీపీ పాలనలో టెక్కలి నియోజకవర్గ పరిధిలో అనధికారికంగా వంశధార కాలువలో 17 లిఫ్టులను అప్పటి మంత్రి అచ్చెన్నాయుడు ఏర్పాటు చేసి శివారు గ్రామాలకు నీరు అందకుండా అన్యాయం చేసినప్పుడు అప్పటి ఎమ్మెల్యే శివాజీ నిద్రపోయారా.. అని ప్రశ్నించారు. సమావేశంలో సర్పంచ్‌లు తమ్మినాన ఢిల్లీరావు, నర్తు లక్ష్మినారాయణ, పీత మోహన్‌రావు, నాయకులు హనుమంతు ముకుంద, బగాది హరికృష్ణ, హెచ్.బాలకృష్ణ, ఎస్.నీలాచలం, ఎస్.గౌతమ్, మామిడి గోపి తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులకు నివాళులు

వజ్రపుకొత్తూరు రూరల్: బైపల్లి గ్రామానికి చెందిన భారత సైనికులు చొక్కర చంద్రభూషణ్, చీకటి రాజేష్, సురపతి గోపాల్ దేశ రక్షణలో వీర మరణం పొందటంతో అదే గ్రామంలో సోమవారం రాత్రి దుర్గాదేవి పూజ కమిటీ, గ్రామస్తులు ఘన నివాళులు అర్పించారు.

నగదు రహిత లావాదేవీలు ప్రోత్సహించాలి

టెక్కలి: ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీల్లో ఆర్థిక లావాదేవీలు నగదు రహితంగా జరగాలని టెక్కలి డివిజినల్ పంచాయతీ అధికారి ఐ.వి.రమణ సూచించారు. మంగళవారం డిజిటల్ పేమెంట్స్ పరికరాలను పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. కార్యక్రమంలో డీఎల్‌డీఓ అలివేలు, ఎంపీడీఓ సిహెచ్.లక్ష్మీబాయి, ఈఓపీఆర్‌డీ మల్లేశ్వరరావు, సూపరింటెండెంట్ హెచ్.వి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

శివసాగర్ తీరంలో ఆక్రమణల తొలగింపు

వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లి శివసాగర్‌తీరంలో ఆక్రమణలను మంగళవారం రెవెన్యూ అధికారులు యంత్రాల సహాయంతో తొలిగించారు. పర్యాటకులకు కేటాయించిన స్థలంలో కొంత మంది రైతులు కంచెలను ఏర్పాటు చేయడంతో అందిన ఫిర్యాదు మేరకు అక్రమాలు తొలిగించనట్లు తహశీల్దార్ బి.అప్పలస్వామి తెలిపారు.

హైజంప్‌లో యశ్వితకు కాంస్యం



కాశీబుగ్గ: పలాసలోని మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన పోతనపల్లి యశ్విత అండర్–14 విభాగంలో హైజంప్‌లో కాంస్య పతకం సాధించింది. వరంగల్‌లో జరిగిన 34వ సౌత్ జోన్ జాతీయ పోటీల్లో ఈమె రాణించింది. యశ్వితతో పాటు కోచ్ కోణతల రామారావును ఇన్‌చార్జి హెచ్ఎం హనుమంతు స్వప్న, పీడీ రాజ్యలక్ష్మి అభినందించారు.

పరుగు పోటీల్లో మహేష్‌కు రజతం



సోంపేట: వరంగల్‌లో జరుగుతున్న 34వ సౌత్‌జోన్ జాతీయ అథ్లెటిక్స్ మీట్ –2023 పోటీల్లో కొర్లాం గ్రామానికి చెందిన రాంబుడ్డి మహేష్ అండర్–20 కేటగిరిలో 1000 మీటర్ల పరుగులో రజతం సాధించాడు. ఈ సందర్భంగా మహేష్‌ను గ్రామస్తులు మంగళవారం అభినందించారు.

ఆలయానికి మిక్సీ వితరణ

కంచిలి: స్థానిక కంచమ్మతల్లి ఆలయానికి బలియాపుట్టుగ కాలనీకి చెందిన కొత్తకోట రామారావు మంగళవారం మిక్సీని వితరణగా ఇచ్చారు. ప్రతి నెలా సంక్రమణం రోజున అన్న సంతర్పణ కార్యక్రమంలో వంట ప్రక్రియ కోసం ఈ పరికరాన్ని అందజేసినట్లు దాత తెలిపారు.

అలరించిన సంగీత విభావరి

టెక్కలి: రావివలస ఎండల మల్లికార్జునస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న ధార్మిక పరిషత్ ధర్మ ప్రచార వారోత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన సంగీత విభావరి అలరించింది.

నేడు సత్యం మాస్టారు సంస్మరణ సభ

మందస: సీపీఎం సీనియర్ నాయకుడు కొల్లి సత్యనారాయణ(సత్యం మాస్టారు) సంస్మరణ సభ బుధవారం మందసలో జరుగుతుందని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం గిరిజనోద్యమంలో పాల్గొన్న ఆయన నిర్బంధాన్ని కూడా లెక్కచేయక శ్రమజీవుల హక్కుల కోసం పోరాడారని పేర్కొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

ప్రజారోగ్యమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తోందని వక్తలు పేర్కొన్నారు. మంగళవారం ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. వైద్య నిపుణులు హాజరై గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కంచిలి: పెద్దశ్రీరాంపురంలో వైద్య సేవల్ని పరిశీలిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



పలాస: బంటుకొత్తూరులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం



కవిటి: సహలాలపుట్టుగలో వైద్యశిబిరం ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ



వజ్రపుకొత్తూరు రూరల్: మెట్టూరులో ఉచితంగా గుండె పరీక్షలు చేస్తున్న వైద్యాధికారులు



నందిగాం: బెజ్జిపల్లిలో వైద్య సేవలను పరిశీలిస్తున్న కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్



ఇచ్ఛాపురం: వైద్య పరీక్షలు చేయించుకుంటున్న పిరియా సాయిరాజ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి



మందస: బాలిగాంలో జరిగిన జగనన్న ఆరోగ్యసురక్షలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు



కోటబొమ్మాళి: కిష్టుపురంలో జగనన్న ఆరోగ్యసురక్ష వైద్య శిబిరం



టెక్కలి: తొలుసూరుపల్లిలో పౌష్టికాహార ప్రదర్శన తిలకిస్తున్న మాజీ కేంద్రమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, డాక్టర్ దువ్వాడ హైందవి



ఇచ్ఛాపురం రూరల్: తులసిగాంలో పౌష్టికాహార స్టాల్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ రామారావు, సమన్వయకర్త సాయిరాజ్



సోంపేట: బేసిరామచంద్రాపురంలో మందులు, కళ్లద్దాలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు



కాశీబుగ్గ: 7వ వార్డు చినబాడాంలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న చైర్మన్ గిరిబాబు, రోణంకి శ్రీను, రమణారావు